క్లుప్తంగా

నేటి నుంచి శ్రీరామనవమి వేడుకలు

కాశిబుగ్గ: 19వ డివిజన్ ఓసిటీ రోడ్డులోని సీతారామాంజనేయ, హరిహరపుత్ర అయ్యప్ప, శివపంచాయతన ఓంకారేశ్వర సుబ్రహ్మణ్యం స్వామి దేవాలయంలో మంగళ వారం నుంచి గురువారం వరకు శ్రీరామనవ మి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. మంగళవారం మంగళ వాయిద్యం, గణపతి పూజ, పుణ్యాహవచనం, బుధవారం అంకురారోహణ, కంకణధారణ మంగళ స్నానార్చనలు, పూజలు చేసి సీతారాములను పెండ్లి కుమార్తె, పెండ్లి కుమారులుగా తయారు చేయడం, గురువారం ఉదయం 8గంటల నుం చి కల్యాణ వేడుకలు ప్రారంభమై అభిజిత్ లగ్నం మధ్యాహ్నం 12.06 గంటలకు సీతారాముల కల్యాణం వైభవంగా జరిపించ నున్నట్లు వివరించారు. అనంతరం, ఆలయ ప్రాంగణంలో మహా అన్నప్రసాద వితరణ ఉం టుందని తెలిపారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో ఉత్సవ విగ్రహాలు

మడికొండ: శ్రీరామ నవమి బ్రహ్మోత్స వాల్లో భాగంగా మెట్టుగుట్టపై అర్చ కుల మంత్రోత్సర ణల మధ్య సోమ వారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం విశ్వక్సేన పూజ, పున్యాహవ చనం, మంత్రపుష్పం, సాయంత్రం విఖానస మహాముని (గురు) పూజ, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిం చారు. పూజా కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణధికారి శేషుభారతి, చైర్మన్ దువ్వ నవీన్, అర్చకులు విష్ణువర్ధనచార్యులు, అభి లాష్‌శర్మ, ధర్మకర్తలు చింతకుంట్ల భూపాల్ రెడ్డి, బుర్ర సంధ్యారాణి, ఓర్సు రాజు, కుమార స్వామి, పెద్ది ప్రభాకర్, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహంకాళి ఆలయంలో..

మడికొండలోని మహంకాళి ఆలయంలో అమ్మ వారికి శిఖర అవరోహణ పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో అర్చకులు మంత్రవాది వెంకట ప్రసాద్, భాను, ఈశ్వర్, వేణు, దువ్వ సురేందర్ - రాజేశ్వరి దంపతులు, భక్తులు సరస్వతి, సాయి, యాకమ్మ, విజయ, యశ్వం త్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నీలం సంపత్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాక తీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం పరిశోధకుడు నీలం సంప త్‌కు యూనివర్సిటీ డాక్ట రేట్ ప్రకటించింది. మార్కెటింగ్ ఆఫ్ పేపర్ మిల్స్ ఇన్ ఇండియా - ఏ స్టడీ ఆఫ్ సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ అనే అంశంపై సమర్పిం చిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి నీలం సంపత్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లా రెడ్డి తెలిపారు. ఆ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ కె.సాయిలు పర్యవేక్షణలో సంపత్ తన పీహె చ్‌డీ పూర్తిచేశారు.

బాలల అక్రమ రవాణాను అరికట్టాలి



ఖిలా వరంగల్: వరంగల్ మధ్యకోటలోని ఆరె ల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘిక సేవ సమితి మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో హెచ్‌ఎం శైలేందర్ నేతృత్వంలో బాలల అక్రమణ రవాణాపై సోమవారం అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సుద ర్శన్ హాజరై మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాల నిర్మూలనపై రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. బాలిక లు, మహిళలకు ఆపద సంభవిస్తే 100, 112, 1098, 1930 నంబర్లకు కాల్ తక్షణ రక్షణ సహాయం పొందాలని సూచించారు. కార్యక్ర మంలో నాగరాజు, సతీష్, కళ్యాణి, సీహెచ్.స రోజని దేవి, ఇందిర, గాయత్రిదేవి, విద్యార్థు లు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని నమోదు చేసుకోవాలి

మామునూరు: వడగళ్ల వానతో నష్టపోయిన రైతులు తమ పంటల వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి విజ్ఞాన్ సూచించారు. ఈమేరకు ఖిలా వరం గల్ మండలం మామునూరు గ్రామంలో వర్షం తో దెబ్బతిన్న మొక్కజొన్న, మిర్చి పంటలను సోమవారం పరిశీలించి నష్టశాతాన్ని నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అరుణ విక్టర్, ఏఈఓ సత్యప్రకాశ్, తరుగల ప్రసాద్, సారయ్య, స్వామి, వీఆర్ఏ ఏకాంబ రం, రైతులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

కాశీజీ సెంటర్: ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఈ నెల 28న హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎ.గోవిం దరావు, ప్రధాన కార్యదర్శి కాగిత యాకయ్య లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం



కాశిబుగ్గ: మాట్లాడుతున్న నరేంద్రకుమార్

కాశిబుగ్గ: చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతాయని 20వ డివిజన్ కార్పొరేటర్ గుం డేటి నరేంద్రకుమార్ అన్నారు. పోషణ్ పక్వాడ్ కార్య క్రమంలో భాగంగా పద్మనగర్ పద్మశాలి భవన్‌లో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు చిరుధాన్యాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా నరేంద్రకుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంక టమ్మ మాట్లాడుతూ చిరుధాన్యాల్లో అనేక పోషక విలువలు ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో ఎండి.ఇక్బాల్, పెండ్యాల సోనుబాబు, తోట బాల రాజు, మంద రమేష్, ఏఎన్‌ఎం శ్వేత, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



ఖిలా వరంగల్: మాట్లాడుతున్న డాక్టర్ రవీందర్

పోషకాలతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు

ఖిలా వరంగల్: పిల్లలకు బలమైన పోషకాలు అం దిస్తే ఆరోగ్యంగా ఉంటారని పీహెచ్‌సీ డాక్టర్ రవీం దర్, స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ సూచిం చారు. పోషణ పక్షంలో భాగంగా ఖిలా వరంగల్ పడమరకోటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ అధ్యక్షతన సోమ వారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు న్యూట్రిషన్ కిట్లు, పాలు, గుడ్లు, బాలామృతం తదితర పోష కాలు అందిస్తున్నట్లు తెలిపారు.



మడికొండ: అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీలు

కొర్రలు, సామలతో రక్తహీనత దూరం

మడికొండ: రోజూ ఆహారంలో కొర్రలు, సామలు తీసుకోవడం ద్వారా రక్తహీనత అరికట్టవచ్చని వీఎం ఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్లయ్య సూచించారు. పోషణ్ పక్వాడ వారోత్సవాల సంద ర్భంగా రాంపూర్‌లోని కళాశాలలో చిరుధాన్యాలపై విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎల్లయ్యతో పాటు అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు, అంగన్‌వాడీ టీచర్లు శారద, పద్మావతి, స్వరూప పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో పోరాడాలి



మాట్లాడుతున్న ఈసం నారాయణ

కేయూ క్యాంపస్: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో పోరాడాలని కాకతీయ యూనివర్సిటీ జువాలజీ విభాగం ప్రొఫెసర్, కేయూ జాతీయ సేవాపథకం (ఎన్‌ఎస్‌ఎస్) కోఆర్డినేటర్ ఈసం నారాయణ కోరారు. కేయూలోని ఎస్‌డీఎల్‌సీఈ సెమినార్ హాల్‌లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభను సోమ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ ఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కన్నా మాట్లా డుతూ ప్రశ్నించే గొంతుకలపై కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అణిచివేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో పీడీఎస్‌యూ కేయూ సెక్ర టరీ కామగోని శ్రవణ్, వరంగల్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంజిత్, శివ, కేయూ ఉపాధ్య క్షుడు సాగర్, బాధ్యులు అక్షయ, వంశీ, అర్జున్, రాం చరణ్, అనిల్, కృష్ణ, వందన, ప్రసన్న, హారిక తదిత రులు పాల్గొన్నారు. కాగా, కార్యక్రమంలో నిమ్మగడ్డ సరోజిని (బేబక్క) మృతికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

కాజీపేట బ్రిడ్జిపై స్తంభించిన ట్రాఫిక్



బ్రిడ్జిపై నిలిచిన వాహనాలు

కాజీపేట: కాజీపేట ఫ్లైఓవర్ బ్రిడ్జిపై సోమవారం సాయంత్రం ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారు లు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాజీపేట బ్రిడ్జిపై టాటా ఏస్ వాహనం మరమ్మతులకు గురికావడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఇరువైపులా వాహనాలు కిలోమీటరు మేర ఆగిపోవడంతో ట్రాఫిక్ పోలీసులు జోక్యం చేసుకుని వాహనాలను క్రమబద్ధీకరించారు.

ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ దోహదం



విజేతలతో హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు

కాజీపేట రూరల్: ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ దోహ దపడుతుందని 48వ డివిజన్ కార్పొరేటర్ సర్తాజ్ బేగం అన్నారు. అంతర్జాతీయ లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కాజీపేట దర్గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆల్ ఇండియా ఓపెన్ కుంగ్‌ఫూ కరాటే బ్రూస్‌లీ చాలెంజ్ కప్ చాంపియన్ షిప్ -2023 పోటీలు సోమవారం జరిగాయి. అనం తరం, విజేతలుగా నిలిచిన 15మంది విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్, సర్టిఫికెట్లు, షీల్డులను అంద జేశారు. ఈ సందర్భంగా విజేతలను పాఠశాల హెడ్ మాస్టర్ ఎ.కృష్ణమూర్తి అభినందించారు. కార్యక్ర మంలో కరాటే మాస్టర్ గోవింద్, నర్మద, అరూరి కిషోర్, గ్రాండ్ మాస్టర్ విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ అబుబక్కర్, మారెడ్డి కొటిల్‌రెడ్డి, ఉపా ధ్యాయులు సంతోష్‌కుమారి, కొండపర్తి రవీందర్, సతీష్‌పాల్, సునీత, శ్రీనివాసులు, మహేష్, అం బప్రసాద్, రమాదేవి, కరాటే మాస్టర్లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు పనులను ఆపండి



వినతిపత్రం ఇస్తున్న బాధితులు

నయీంనగర్: హనుమకొండ ఆరెపల్లి రిలీఫ్ హాస్పి టల్ వద్ద చేస్తున్న రోడ్డు వెడల్పు పనులను నిలిపివే యాలని అక్కడి ప్లాట్ల యజమానులు కోరారు. ఈమేరకు కుడా కార్యాలయంలో చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్‌ను సోమవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రైవేట్ వ్యక్తులు రోడ్డు వెడల్పు పనులు చేస్తూ.. కుడా వారే చేయమన్నారని బదులు ఇస్తు న్నారని పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రవీందర్, బుచ్చమ్మ, పూర్ణ, శ్రీదేవి, రాజు, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

హన్మకొండ అర్బన్: టీఎస్‌పీఎస్సీ పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచార ణ జరిపించి, కారకులైన వారిని చట్టపరంగా శిక్షిం చాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సంద ర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నష్టపోయిన విద్యా ర్థులకు ప్రభుత్వం ఉచితంగా సెంటర్లు ఏర్పాటు చేసి ఉచిత భోజనం, వసతి కల్పించి కోచింగ్ ఇవ్వా లని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మూల వేణు, జిల్లా సహాయ కార్యద ర్శి స్టాలిన్, కేయూ అధ్యక్షుడు హతిరాం, నాయకు లు నవతేజ్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఖిలా వరంగల్: వరంగల్ రైల్వేగేట్ శాంతినగర్‌లోని రాజశ్రీగార్డెన్‌లో పలు డివిజన్ల కార్పొరేటర్లు ముష్క మల్ల అరుణ, దిడ్డి కుమారస్వామి, వేల్పుకొండ సువర్ణ, బైరబోయిన ఉమ, సిద్దం రాజు, పోశాల పద్మ, మరుపెల్లి రవి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కు లను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముష్కమల్ల సుధాకర్, పోశాల స్వామి, బోగి సురే ష్, కర్ర కుమార్, పాలకుర్తి సుమన్, కవిత, మల్లికార్జున్, వనం శ్రవణ్ పాల్గొన్నారు.

పాఠశాలలో బియ్యం నిల్వలపై తనిఖీ



రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న అధికారులు

విద్యారణ్యపురి: హనుమకొండలోని జులైవాడలోని ప్రభుత్వ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన బియ్యం నిల్వలు ఎక్కువగా ఉన్నాయనే ఆరోపణలు నేప థ్యంలో ఈనెల 26న డీఎస్‌ఓ వసంతలక్ష్మి, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు హైస్కూల్‌ను సం దర్శించి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం బియ్యం నిల్వల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఉం డాల్సిన బియ్యం కంటే సుమారు 10 క్వింటాళ్ల బియ్యం ఎక్కువగా ఉన్నట్లు వారు గుర్తించారు. ఆ బియ్యాన్ని సీజ్ చేసినట్లు సమాచారం. దీనికి సంబం ధించి సమగ్ర విచారణ నివేదికను తదుపరి చర్యల కోసం డీఈఓకు నివేదించనున్నట్లు డీఎస్‌ఓ వసంత లక్ష్మి సోమవారం తెలిపారు. ఇదిలాఉండగా హను మకొండ ఎంఈఓ రాంకిషన్‌రాజు సోమవారం ఆ హైస్కూల్‌ను సందర్శించి తనిఖీ చేశారు. ఈ విష యంపై డీఈఓ ఎండి.అబ్దుల్‌హైని వివరణ కోరగా ఎంఈఓను పంపి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సూచినట్లు తెలిపారు.

సంక్షిప్తంగా

సరస్వతి విగ్రహం ఆవిష్కరణ

మడికొండ: మడికొండ శివారులోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో తెలంగాణ ట్రాన్స్ జెండర్స్ సంఘం అధ్యక్షురాలు లీల చేతుల మీదుగా సరస్వతి విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాంగణం జిల్లా మేనేజర్ జయశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో లీల మాట్లాడుతూ అనేక మంది మహిళలకు శిక్షణ ఇస్తూ వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్న ప్రాంగణం లో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషం గా ఉందని అన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్లు పూర్ణిమ, హనీ, ప్రాంగణం సిబ్బంది, శిక్షణ పొందు తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

హసన్‌పర్తి: వేసవిలో దాహార్తి తీర్చేందుకు కేవీ గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోపాల్‌పూర్ ప్రధానరోడ్డు లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక కార్పొరే టర్ సిరంగి సునీల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కేవీ గ్రీన్ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ శరత్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్.సాగర్, భూక్య రాజేష్, రమేష్, రాజు, ఇమ్మడి సుమన్ పాల్గొన్నారు.

మార్కెట్ చైర్‌పర్సన్‌ను కలిసిన పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు



వరంగల్: మార్కెట్ చైర్‌పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మీ, ఉన్నత శ్రేణి కార్యదర్శి బీవీ.రాహుల్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ పెన్షనర్స్ అసోసి యేషన్ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్య క్షుడు నాగపురి సారయ్య, సహ అధ్యక్షుడు టి.కృష్ణ స్వామి, ప్రధాన కార్యదర్శి జె.సత్యనాథ్, ట్రెజరర్ ఏ.అశోక్‌కుమార్, ఉపాధ్యక్షులు మదన్‌మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజేశ్వర్, సజాద్‌అలీ, వీరన్న, రాం చందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ (టీఎన్జీవోస్) ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చాత్తాద శ్రీవైష్ణవ సంఘం జిల్లా కార్యదర్శిగా శ్రీనివాస్ ఎన్నిక

వరంగల్ చౌరస్తా: చాత్తాద శ్రీవైష్ణవ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోవిందరాజుల గుట్ట దేవ స్థానం ప్రధాన అర్చకుడు వరయోగుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈమేరకు గోవిందరాజుల గుట్ట ఆల యంలో సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సం దర్భంగా ఆయనను అర్చకులు సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశి అర్చకులు వర యోగుల లక్ష్మణ, క్రాంతికుమార్, జగన్నాథం, కిర ణ్, వేణుమాధవ్, తాడూరి రమేష్, జగన్నాథం, రామస్వామి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల సత్తా

వరంగల్: ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ (ఐఎన్ టీఎస్) ఒలింపియాడ్ జాతీయ పరీక్ష ఫైనల్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు సత్తాచాటారని ఎల్ బీనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ బండారి కిరణ్‌కుమార్ తెలిపారు. పాఠశాలకు చెందిన పి.కృ తిశ్రీ, గర్నపల్లి చక్రిక, పోల్లూరి గణేష్, నల్ల శ్రీతమ్ రెడ్డి, ముత్యాల అఖిలేష్‌లు గ్రాండ్ ప్రైజ్ ల్యాప్‌టాప్‌లను దక్కించుకోగా వారితో పాటు మరో 26మంది విద్యార్థులు మొదటి బహుమతిగా ట్యాబ్ లు, గోల్డ్ మెడల్స్, 43మంది ద్వితీయ బహుమతి కింద గోల్డ్ మెడల్స్, 60 మంది విద్యార్థులు తృతీయ బహుమతి, గోల్డ్ మెడల్స్ సాధించారని వివరిం చారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, ఉపాధ్యాయులు అభినందించారు.

మహాసభ, ర్యాలీ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు



కేయూలో సీఐటీయూ బాధ్యులు..

ఖిలా వరంగల్: ఏప్రిల్ 2, 3వ తేదీల్లో భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కేంద్రంలో జరగనున్న ఐఎఫ్‌టీయూ రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు కోరారు. ఈమేరకు వరం గల్ శంభునిపేటలోని గవిచర్ల క్రాస్‌రోడ్డులో మహాసభల వాల్‌పోస్టర్లను సోమవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్య క్షుడు గంగుల దయాకర్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరగనున్న మహాసభకు రాష్ట్రవ్యాప్తం గా ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బన్న సర్సింగం, బాలరాజు, రాజేం దర్, రాజు, శ్రీనివాస్, స్వామి, కొమ్మాలు, రాజలిం గం తదతరులు పాల్గొన్నారు.

కిసాన్ సంఘర్ష్ ర్యాలీ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కేయూ క్యాంపస్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించనున్న మజ్దూర్ - కిసాన్ సంఘర్ష్ ర్యాలీని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈమేరకు ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కాకతీయ యూనివర్సిటీలోని కామన్ మెస్ ఎదుట వాల్‌పోస్టర్లను సోమవారం ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షుడు రాం చందర్, ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్, యూనియన్ రాష్ట్ర బాధ్యులు మెట్టు రవి, బాధ్యులు కె.చిరంజీవి, రాజేందర్, పల్లం రాజు, మధు, శోభ, నయీం, వెంకన్న, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు పట్టని సమస్యలు



కేంద్ర పథకాలను వివరిస్తున్న పద్మ

కాజీపేట: బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధు లకు కబ్జాలు, కమీషన్లపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడం లో లేదని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ విమర్శించారు. కాజీపేట 62వ డివిజన్ సోమిడి బొడ్రాయి వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఇంటింటికి బీజేపీ కార్యక్రమం పేరుతో పాదయాత్ర నిర్వహించారు. గాంధీనగర్, యాదవనగర్, ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి బీజేపీ ప్రభుత్వం దేశంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్ర మంలో చిర్ర నర్సింగ్‌గౌడ్, భగవాన్‌దాస్ ఉపాధ్యాయ, ఎండి.చాంద్‌పాషా, కె.విజయలక్ష్మి, శ్రావణ్‌యాదవ్, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల సత్యాగ్రహ దీక్ష



వరంగల్ స్టేషన్‌రోడ్డులో దీక్ష చేస్తున్న నాయకులు

వరంగల్ చౌరస్తా: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ, అతనిపై కేంద్రం అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ వరం గల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్ స్టేషన్ రోడ్డులో మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ నేతలు సోమవారం సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. గాం ధీ విగ్రహానికి పూలమాలలు వేసి దీక్షలో కూర్చు న్నారు. టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్, టీపీసీసీ సభ్యుడు నల్గొండ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన దీక్ష లో నాయకులు కొత్తపెల్లి శ్రీను, కూచన రవీందర్, ఎర్రం కమల్, పోలెపాక విశాల్‌బాబు, చెరుకు సం దీప్, మడిపెల్లి కృష్ణ, చిప్ప వెంకటేశ్వర్లు, కక్కెర్ల ప్రభాకర్, గజ్జెల లింగమూర్తి, చిట్టిమల్ల శ్రీను, రేణు కుంట్ల శివ, దాసరి రాజేష్ పాల్గొన్నారు.



కాజీపేట: దీక్షలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

కాజీపేటలో..

కాజీపేట: కాజీపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్ష శిబిరాన్ని కార్పొరేటర్ జక్కుల రవిందర్‌యాదవ్ సోమవారం ప్రారంభించారు. రాహుల్‌గాంధీపై కేం ద్రం అనుసరిస్తున్న కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ కార్యకర్తలు నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం, డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘువరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సయ్యద్‌రజాలీ, కార్పొరేటర్ విజయశ్రీ, నాయకులు కట్ల శ్రీనివాస్, గుర్రపు కోటే శ్వర్, బోయిని కుమార్‌యాదవ్, తోట్ల రాజుయా దవ్, బైరి లింగమూర్తి, కట్కూరి రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

వరంగల్: తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అజేయ విజయాన్ని సొంతం చేసుకొని మూడోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావడాన్ని ఏ శక్తీ ఆపలేదని బీఆర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ 3, 14వ డివిజన్ల బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ములుగురోడ్డు సమీపంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్ లో సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మె ల్సీ, జిల్లా ఇన్‌చార్జ్ ఎంఎస్.ప్రభాకర్‌రావు పాల్గొన గా, ఎమ్మెల్యే రమేష్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణు లకు సూచించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం అని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు లలితాయాదవ్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు జన్ను షీబారాణి అనిల్, తూర్పాటి సులోచన, డివిజన్ అధ్యక్షులు నేరెళ్ల రాజు, ముడుసు నరసింహ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



పరీక్ష సామగ్రి అందజేస్తున్న వెంకటరమణ, క్రాంతి

ఖిలా వరంగల్: ప్రభుత్వ పాఠశాల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని వాక్ సమాఖ్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ అరవింద్ సూచన మేరకు ఖిలా వరంగల్ మధ్యకోటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాంజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, కంపాక్స్ బాక్సులను ఫౌండేషన్ బాధ్యులు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు చంద్ర మోహన్, 38వ డివిజన్ ఇన్‌చార్జ్ కొప్పుల క్రాంతి, జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల కిరణ్, ఇనుమల రాజు, రాజ్‌కుమార్, ఉమేష్, నరేష్, శ్రీను, తాళ్లపల్లి రమే ష్, కిరణ్, వంశీ, ఎస్.వంశీ పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే పరిశోధనలు చేపట్టాలి



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న రాకేష్

కాజీపేట అర్బన్: విద్యార్థి దశ నుంచే నూతన ఆవిష్కరణలు చేపట్టేందుకు పరిశోధనలపై ఆసక్తి పెంపొందించుకోవాలని రీజినల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఈర్ల రాకేష్ తెలిపారు. హం టర్‌రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి, మడికొండకు చెందిన 45 మంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఎస్సీ, ఎస్టీ విద్యార్థు లను విజ్ఞాన యాత్రకు సోమవారం పంపించారు. ఈ సందర్భంగా విజ్ఞానయాత్ర వెళ్లే బస్సును జెండా ఊపి ప్రారంభించి రాకేష్ మాట్లాడారు. హైదరాబాద్‌లోని విజ్ఞాన కేంద్రాలకు కూడా విద్యార్థులను తీసుకెళ్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం లో సైన్స్ అధికారి శ్రీనివాసస్వామి, ఫీల్డ్ కోఆర్డినేట ర్లు సాయిని అశోక్, అభినవ్ పాల్గొన్నారు.

సైన్స్ సెంటర్ అభివృద్ధికి కృషి

రీజినల్ సైన్స్ సెంటర్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ తెలిపారు. హంటర్‌రోడ్డులోని క్యాంపు కార్యా లయంలో బండా ప్రకాశ్‌ను రీజినల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఈర్ల రాకేష్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో సైన్స్ సెంటర్ సిబ్బంది కీర్తి వివేక్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.